# కర్నూలు । నంద్యాల

# వార్త

16 ఫిబ్రవరి , 2024 శుక్రవారం పేజీలు 4


## పదేళ్లుగా సమస్యలు పడుతున్న ప్రజలకు భరోసా కల్పిస్తున్నా..

**- టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః**
పదేళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న కర్నూలు ప్రజలకు అండగా ఉండేందుకు భరోసా యాత్ర ప్రారంభించినట్లు కర్నూలు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. నగరంలోని పెద్దమార్కెట్ వద్ద ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలుచేసి ఆయన సైకిల్‌యాత్ర ప్రారంభించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తు నగర వీధుల్లో సైకిల్ తొక్కారు. అనంతరం సంస్కృతం పాఠశాల వద్ద టీజీ వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ పదేళ్లుగా కర్నూలులో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజల కోసం తమ టీజీవి సంస్థల అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రజలకు శుద్దమైన నీరు అందించాలన్న ఉద్దేశ్యంతో టీజీ వెంకటేష్ ఉచిత మినరల్‌వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అయితే ఈఐదు సంవత్సరాల్లో కరెంటు, నీరు అందించడంలో తమకు పాలకులు, అధికారుల నుండి సహకారం అందడం లేదన్నారు. అందుకు పలుచోట్ల ఉచిత వాటర్‌ప్లాంట్ల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. సంస్కృతం పాఠశాల నుండి అంబేద్కర్‌సర్కిల్ చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి విక్టరీ టాకీస్, గడియారం ఆసుపత్రి, చిన్న అమ్మవారిశాల, మాసుంబాష దర్గా, లాల్‌మ సీదు, బాపూజీనగర్ రామాలయం, కిడ్స్ వరల్డ్, రాజ్‌విహార్ సెంటర్ నుండి మౌర్యఇన్ చేరుకుంది. యాత్రలో భాగంగా టీజీవి సంస్థల అధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాల వద్ద ఆగి చూపిస్తు ముందుకు సాగారు. టిడిపి నగర అధ్య క్షులు నాగరాజుయాదవ్, జనసేన ఇంచార్జ్ ఆర్షద్, పవన్, టిడిపి సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో..
## మరోరైతు ఆత్మహత్య..!

- థిమేట్ గుళికలు మింగి ఆత్మహత్య
- కొనసాగుతున్న రైతుల ఆత్మహత్యలు
- రైతుకు రూ.10 లక్షలు అప్పులు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**రైతే రాజంటారు.మా ప్రభుత్వంలో రైతులను అనేక రకాలుగా ఆదుకున్నామని నాయకులు, ప్రజా ప్రతినిధులు గొప్పలు చెప్పుకుంటారు. అయితే క్షేత్రస్థాయికి వచ్చేసరికి రైతులను ఆదుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తద్వారా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగానే మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని టి.నారాయణపురం గ్రామంలో అప్పుల బాధతో మరోరైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.**



**మంత్రాలయం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**
గ్రామానికి చెందిన రైతు చాకలి హనుమంతప్ప(63) అనేరైతు తనకున్న రెండెకరాల పొలంలో పంటలు సాగు చేసుకొని జీవిస్తున్నాడు. అయితే గతకొన్ని సం.లుగా పంటలు సరిగా పండకపో వడంతో పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా రాలేదు. ఈ పొలాల్లోపత్తి,మిరప తదితర పంటలను సాగుచేశాడు. సుమారు రూ.10 లక్షలు అప్పులపాలయ్యాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురయ్యాడు. ఈ అప్పులు తీర్చలేక చావే శరణ్యమని భావించాడు. ఈనెల 9వ తారీఖున థిమేట్ గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులుగమనించి రైతును మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 13వ తారీఖున వైద్యులు రైతు హనుమంతప్పను డిశ్చార్జ్ చేశారు. అయితే కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఐదుమంది పిల్లలు ఉన్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం శవాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వివాహ వేడకలో సీఎం జగన్..!

- సీఎంను కలిసేందుకు భారీగా తరలివచ్చిన ఉమ్మడి జిల్లా నేతలు
- ఘణంగా ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడి వివాహం
- నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్య మంత్రి







**కర్నూలు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**
సీఎం జగన్ కర్నూలు నగరంలో జరిగిన వివాహానికి హాజరయ్యారు. ఆయనను కలిసేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు భారీగా తరలి వచ్చారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహం గురువారం కర్నూలు - కోడుమూరు రోడ్డు మార్గంలో ఉన్న కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ లో నిర్వహిం చారు. వివాహ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టు నుండి నుండి బయలుదేరి ఉదయం 11.26 గంటలకు ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు. అనంతరం కింగ్ ప్యాలస్ గ్రాండ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌కి చేరుకొని నూతన వధూవరులు పవన్ కళ్యాణ్ రెడ్డి, కీర్తన రెడ్డి లను ఆశీర్వదించారు. అనంతరం వేదిక మీద ఉన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి, కుమారుడు జగన్మోహన్ రెడ్డి, వధూ వరులు, వారి కుటుంబ సబ్యులను పేరు పేరున పలకరించి వారితో గ్రూప్ ఫోటో దిగారు. వివాహ వేదుకల అనంతరం ముఖ్యమంత్రి మధ్యాహ్నం 12.09 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు బయలుదేరి వెళ్ళారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజర య్యారు. విమానాశ్రంంలో, హెలిప్యాడ్ వద్ద పలువురు నేతలు సీఎంను కలిశారు. ఎమ్మెల్యే ఎమ్మిగనూరు చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ , కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ,ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన , ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, మధుసూధన్, కర్నూల్ మున్సిపల్ మేయర్ బి వై రామయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆదొని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎమ్ఎస్ చైర్మన్ శిరోమణి మద్ద య్య, డెప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటన్ ప్రధాని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన పీఠాధిపతి

**- ఇన్ఫోసిస్ ఛైర్మెన్ దంపతులతో ప్రత్యేక సమావేశం**



**మంత్రాలయం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
కర్ణాటక రాష్ట్ర రాజధాని నగరమైన బెంగళూరులోని నంజన్‌గూడలో ఉన్న శ్రీ రాఘవేంద్రస్వామి మఠాన్ని బ్రిటన్‌ప్రధాని అయిన రిషిసునక్ భార్య అక్షతసునక్,వారి పిల్లలు గురువారం దర్శించుకున్నారు. అదేవిధంగా ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి,ఛైర్మెన్ సుధా నారాయణమూర్తిలు వీరితో పాటు శ్రీమఠాన్ని దర్శించుకొని స్వామివారి అనుగ్రహం పొందారు. పీఠాధిపతి వీరితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం వీరిని ఫల,పుష్ప,మంత్రాక్షితలతో పీఠాధిపతి ఆశీర్వదించారు.

## ఇన్‌స్పెక్షన్ బంగ్లా పునరుద్దరణ పనులను.. పరిశీలించిన మంత్రి బుగ్గన

**బేతంచెర్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**
పట్టణంలో రూ.78లక్షలతో ఇన్‌స్పెక్షన్ బంగ్లా పునరుద్ధరణ పనులను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తేదారులతో ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతంగా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయనతోపాటు డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ ప్రీతమ్‌రెడ్డిలు ఉన్నారు.



## సచివాలయ వాలంటీర్లకు రూ.62 కోట్ల నగదు పురస్కారాలు

**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధిః**
జిల్లా వ్యాప్తంగా 8,842 మంది ఉత్తమ గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు రూ.13.62 కోట్ల నగదు పురస్కారాలు అందించామని జిల్లా కలెక్టరు డా. కె శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానం చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరు విడియో



కాన్ఫరెన్స్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజు, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టరు అబుల్ కలాం, కెడిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డిఎల్‌డిఓ కళ్యాణి తదిరులు పాల్గొని వీక్షించారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలు అందిస్తున్న నిస్వార్థసేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తు జిల్లా వ్యాప్తంగా 8,482 మంది వాలంటీర్లకు రూ.13.62 కోట్లు నగదు పురస్కారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 33 మందికి సేవా వజ్ర, 174 మందికి సేవారత్న, 8635 మందికి సేవామిత్ర 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డ సచివాలయ వాలంటీర్లకు అవార్డులను ప్రధానం చేస్తున్నట్లు కలెక్టరు వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ వరుసగా 4వ ఏడాది ఉత్తమ గ్రామ, వార్డు సచి వాలయాల వాలం టర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం అభినందించడం హర్షణీయం అన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టరు, రాష్ట్ర హస్తకళల డైరెక్టరు, ఏపీఎస్‌డిసిఎల్ డైరెక్టరు ఎంఎస్ఎంఈ డైరెక్టరు, కెడిసిఎంఎస్ చైర్మన్ తదితరుల చేతులమీదుగా ఉత్తమ, గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లను సన్మానించి సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను ప్రధానం చేశారు.



## సప్త అశ్వాల రథం..
## లోకానికి వెలుగు పథం..!

- సర్వదేవతా సమాహారమే సూర్య భగవానుడు..
- సూర్య రథ గమనానికి సూచిక రథ సప్తమి..
- చీకట్లను తొలగించి.. సమస్త లోకానికి జ్యోతిర్మయుడు సూర్యుడు..
- అంతరంగంలో ప్రవేశించే భగవచ్ఛక్తి..ఆదిత్యుడు..
- నేడు రథ సప్తమి..

2లో

**కోసిగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**
"సప్తానాం పూరణీ సప్తమీ' అంటే ఒకటి నుండి ఏడు వరకు గల స్థానాలు పూరించేది సప్తమి.. "జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్.. తమోరిం సర్వపాపఘ్నం.. ప్రణతోస్మి దివాకరమ్".. ప్రపంచానికి ప్రాణశక్తిని అందించే సర్వవ్యాప్తి నారాయణుడు సూర్య భగవానుడు.. ఆయన సకల లోకములకు ఆత్మ స్వరూపుడు.. ప్రపంచానికి కాలస్వరూపుడు.. గ్రహలరాజు, దేవతలలో అగ్రగణ్యుడు, జ్ఞానాన్ని పంచే శివరూపుడు, మోక్షాన్ని ప్రసాదించే జనార్ధనుడు, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్నిచ్చే అగ్నిదేవుడు.. అందుకే శ్రీ సూర్య భగవానుని ప్రత్యక్ష దైవంగా భావిస్తారు.. సూర్యుడు లేనిదే సృష్టి లేదు.. రేయింబవళ్లుండవు..ముఖ్యంగా కాలానికి కొలమానం సూర్యమానం.. సకల చరాచర సృష్టికి, జీవరాశి మనుగడకు సూర్యశక్తి తప్పనిసరి.. సూర్యరథ గమనానికి కారణమైంది కనుక ఈ పండుగకు రథ సప్తమి అని పేరు పెట్టారు.. కొందరు రథ సప్తమిని సూర్య జయంతి అంటారు. సూర్యుడు తన ఉష్ణ చైతన్యాన్ని లోకాలకు పంచిపెట్టడం కోసం రథాని నెక్కి విధులలో ప్రవేశించిన రోజు ఇది.. అయితే ఇక్కడ రథారోహణమే ప్రధానకృత్యం. లోక బాంధవ్య ధర్మానికి సిద్ధపడిన రోజు కనుకనే రథసప్తమి అయ్యింది".. మాఘ శుద్ధ సప్తమి రోజున సూర్య భగవానుడి మకర రాశి ప్రవేశమే ఉత్తరాయణ సంక్రమణం..ఇదే రథసప్తమి పర్వదినం..ఇది మామూలు రథం కాదు.. దీనికి ఒక్కడే చక్రం నుండి క్రింద భాగంలేని 'అసూరుడు' రథసారధి. ఛందస్సులనే గుర్రాలే ఈ రథాన్ని లాగుతాయి.. ఏ మాత్రమూ నిలిచే ఆధారం లేని ఆకాశంలో పయనిస్తుంది ఈ రథం.. ఇన్ని విలక్షణ విశేషాలున్నాయి కనుకనే ఈ పండుగని రథం పేరుగల సప్తమిగా వ్యవహరిస్తారు.. సూర్య రథానికి ఉన్న గుర్రాలను ఛందస్సులంటారు..ఇవన్నీ వేద

## వైసీపీ పార్టీ విజయమే లక్ష్యం..!

**- సమిష్టి కృషితో వైసీపీని గెలిపిద్దాం**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః**
వైయస్‌ఆర్‌సీపీ పార్టీ విజయమే లక్ష్యమని సమిష్టి కృషితో వైసీపీ జెండా ఎగురవేద్దామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం ఐదవ వార్డు కౌన్సిలర్ ఆరిఫా, బషిద్, అషిప్‌నాయక్ అధ్వర్యంలో టిడిపికి చెందిన కరిముల్లా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు 30 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు యావత్తు ప్రజాలోకాన్ని అకట్టుకున్నాయని ఈనేపథ్యంలో టిడిపి వీడి వైసీపీలోకి రావడం అభినందనీయం అన్నారు. ప్రధానంగా వైసీపీలోకి రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఓల్డ్ టౌన్‌లో మునుపెన్నడు లేనివిధంగా అభివృద్ధి కార్యక్రామలు చేపడుతున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తు అందరిని సమానంగా చుస్తున్నామన్నారు. జగనన్న పాలన, శిల్పా కుటుంబంపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతిఒక్కరికి భరోసా కల్పిస్తున్నామన్నారు. ఎల్లప్పుడు తన ఇంటి తలుపులు ఏకష్టం వచ్చినా తెరిచి ఉంటాయని నిరభ్యరంతగా రావోచ్చున్నారు. నియోజకవర్గంలో ఎక్కడా దౌర్జన్యాలు, కబ్జాలు, గొడవలకు తావులేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపిని అధిక మెజార్టీతో సిఎంగా జగనన్నను, నంద్యాల్లో తనను గెలిపించాలని కోరారు. ఎంతోకాలంగా టిడిపి అనేక సేవలు చేసిన కరిముల్లాకు ఆ పార్టీలో సరైన గౌరవం, సముచిత స్థానం కల్పించలేదని నేడు వైసీపీలోనే తమకు న్యాయం ఉందని భావించి టిడిపిని వీడి వైసీపీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీలో చేరిన కరిముల్లా, సద్దాం, అహమ్మద్, రఫీ, అలీ, వుశేన్, ఫజిల్, సోహిల్, ఆసిఫ్, మునీరా, ఫిరోజ్ వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన గ్రామ ప్రజలు

**- అక్రమణ దారులకు కాపలగా గ్రామ ప్రజలు**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లాలో ఎక్కడ ఖాళీజాగ కనబడితే అక్కడ అక్రమణ దారులు, రాజకీయ నాయకుల ప్రమేయంతో ప్రైవేట్, ప్రభుత్వ భూములను అక్రమణ చేసుకోవడంతో జిల్లా కలెక్టరు డా.శ్రీనివాసులుకు ఫిర్యాదు చేసిన సంఘటనలున్నాయి ఈక్రమంలోనే నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో ఉన్న సర్వేనం.153లో 17.40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిని గతంలో కొంత మంది స్వాధీనం చేసుకోవాలని చూసిన సందర్భాలున్నాయి. దీంతో చాపిరేవుల ఎస్సీ కాలనీ ప్రజలు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈప్రభుత్వ భూమి కబ్జాకు, అన్యాక్రాంతంకు గురికాకుండా చూడాలని కలెక్టరు ఆర్డీఓ మల్లిఖార్జునరెడ్డికి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి అదేశాలు జారీచేశారు. ఈ అదేశాలకనుగుణంగా విఆర్ఓ బాలన్న, గ్రామ సర్పంచ్ దేవి అధ్వర్యంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును చాపిరేవుల పొలిమేరలో గురువారం ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీకాలనీలో చాలమంది నిరుపేదలున్నారని 400 కుటుంబాలున్నాయని ఆ స్థలాన్ని పేద ప్రజలకు ఇవ్వాలని వారు కోరారు. ఈప్రభుత్వ స్థలాన్ని రాజకీయల నాయకుల నుంచి కబ్జాదారుల నుంచి కాపాడాలని వారు కోరారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, జీవరత్నం, జింకల వెంకటయ్య, సూరి, అమృత తదితరులు పాల్గొనా ్నరు.



## సిద్ధం సభను విజయవంతం చేయండి

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**



**వెల్దుర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త**
అనంతపురం జిల్లా రాపా ్డు వద్ద ఈనెల 18న నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల ్యే కంగాటిశ్రీదేవి వైకాపా నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని స్థానిక చెరుకులపాడు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే శ్రీదేవి సిద్ధం పోస్టర్‌ను నాయకులు,కార ్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీమిలి, దెందలూరు సభలు భారీగా విజయవంతం అయ్యాయన్నారు. రాయలసీమలో జరిగే సిద్ధం సభకు పార్ ్టశ్రేణులు వేలాదిగా తరలివెళ్లి అంతకు మించి విజయవంతం చేద్దామని వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామి రెడ్డి, జడ్పీటిసి కెఇ సుభాషిణి, వెల్దుర్తి మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి సుంకన్న, అనుబంధ సంఘాల జిల్లాఅధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు కలసి పని చేద్దాం.. : ఎంఎల్‌ఏ శిల్పా

: కుందూరు శివారెడ్డితో కుదిరిన రాజీ ఒప్పందం
: పార్టీ ఆదిష్టానం ఆదేశాల మేరకు కుందురు శివారెడ్డి కలయిక
: హర్శం వ్యక్తం చేస్తున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు
: యువ కిరిటం శిల్పా కార్తీక్‌రెడ్డికే ఎంఎల్‌ఏ పీఠం కట్టబెడదాం



**ఆత్మకూరు ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**
వైసిపి రాష్ట్ర పార్టీ ఆదిష్టానం ఆదేశాల మేరకు గత ఐదు సంవత్సరాల నుంచి వైసిపి పార్టీలో శుత్రువులుగా ఉంటూ చెప్పుడు మాటలతో రాజకీయంలో మనస్పర్దాలు రావడంతో వైసిపి సీనియర్ నాయకులు ప్రస్తుత ఎంపిటిసి ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నాపురం గ్రామానికి చెందిన కుందూరు శివారెడ్డి ఎట్టకేలకు రాజీ ఒప్పందం కుదిరింది. గురువారం వైసిపి పార్టీలో ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి వైసిపి యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి సమక్షంలో పార్టీలో కలసి పోయారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుందూరు శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కోసం పనిచేసే విదంగా ముందుటానని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి నాకు మద్యలో కొంత మంది చెప్పుడు మాటలు చెప్పి రాజకీయంగా తప్పించే ప్రయత్నం కొనసాగిందని గుర్తు చేశారు. నిజలు తెలుసుకున్న ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి నేరుగా ముఖాముఖిగా మాట్లాడుకోవడంతో రాజకీయ కలయిక కొనసాగిందని గుర్తు చేశారు. త్వరలోనే జరగబోయె ఎన్నికలో నియోజకవర్గంలో కలసి కట్టుగా రాజకీయం కొనసాగించి జగనన్నకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి బారీ మెజార్టీతో బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మరో వైపు నియోజకవర్గంలో యువతకు ఉత్సహం అందిస్తూ అన్ని విదాలుగా తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తూ తండ్రికి తగ్గా తనయుడుగా ఉంటూ ఈసారి జరగబోయె ఎన్నికల్లో ఎంఎల్‌ఏ పీఠం శిల్పా కార్తీక్‌రెడ్డికే పార్టీ ఆదిష్టానం కట్టబెట్టే విదంగా నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తుందని గుర్తు చేశారు. కుందూరు శివారెడ్డి పార్టీలో కలవడంతో సీనియర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హర్శం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్, మండల అధ్యక్షులు రాజామోహన్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు ఎన్ఎస్ సయ్యాద్‌మీర్, సుల్తాన్, మాజీ వార్డు కౌన్సిలర్ మహ్మాద్‌లాలు, మండల జేఏసి కమిటి అధ్యక్షులు కృష్ణాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్లు సుల్తాన్, కలిముల్లా, వరాల మాలిక్, వహిద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# సప్త అశ్వాల రథం.. లోకానికి వెలుగు పథం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
ఛందస్సులు.. అవి. గాయత్రి, త్రిష్టుప్, జగతి, అనుష్టుప్, పంక్తి, బృహతి, ఉష్ణిక్ అనేవి.. వాటికి అలసట ఎప్పటికి రాదు. గుర్రం వేగవంతమైన చైతన్యానికి చిహ్నం.. సూర్యుని ఏడు గుర్రాలు ఏడు రకాల కాంతి కిరణాల్ని ప్రసరిస్తూ ఉంటాయి కనుక సూర్య కిరణాల్లో ఏడు రంగులుంటాయి.. ఇక్కడ చక్రం అంటే ఒక సంవత్సరం అని అర్థం..చక్రానికి ఉండే ఆరు ఆకులు అంటే ఆరు రుతువులు, ఏడు గుర్రాలు అంటే ఏడు కిరణాలు అని అర్థం..అంతే కాదు రథసప్తమి అంటే శీతాకాలం ముగియడం అలాగే రబీ పంట కాలం ప్రారంభాన్ని కూడా సూచిస్తుంది..

మాఘ శుద్ధ సప్తమి సూర్యగ్రహణంతో సమానమని శాస్త్రాలు చెబుతున్నాయి.. ఆ రోజున సూర్యోదయ సమయంలో పుణ్య స్నానమాచరించి జప తర్పణ దానాలు నిర్వహిస్తే కోట్ల రెట్ల ఫలంతో పాటు ఆయురారోగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.. రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు సూర్య భగవానుడికి పూజలు ఏర్పాట్లు చేస్తారు..

**సూర్య నమస్కారాలు:**
రథ సప్తమి రోజున సముద్రాలు, నదుల్లో పుణ్య స్నానం ఆచరించి మడి బట్టలతో సూర్య భగవానుడికి నీళ్ల వదిలి సూర్య కిరణాలు శరీరంపై ప్రసరించేలా సూర్య నమస్కారాలు చేయడం ఆచారం..

**సూర్య కిరణాలు పడేచోట:**
ఇంట్లో లేదా కాంపౌండ్‌లో ఎక్కడైతే సూర్య కిరణాలు స్పష్టంగా పడతాయో లేదా తులసి చెట్టు ఉన్న ప్రాంతంలో ఒక పీటను పెట్టి దాన్ని పసుపుతో శుద్ధి చేయాలి.. తర్వాత ముగ్గులు వేసి సూర్య భగవానుడి ఫోటోను అక్కడ ఉంచాలి. దానికి గంధం మరియు కుంకుమ పెట్టి, ఎర్రని పువ్వులతో అలంకరించాలి.. కొబ్బరి పుల్లల సహాయంతో చిన్న రథం చేసి సూర్యుడి రథంగా భావించి పూజ చేసి నేతితో చేసిన దీపాన్ని వెలిగించాలి..

**సూర్య కాంతి విశిష్టత:**
సూర్యకాంతి మన కంటికి శ్వేత వర్ణంలో కనిపించే సప్తవర్ణ కారకం.. సూర్యకాంతిలో సప్త వర్ణాలు కనిపిస్తాయి.. ఆ రంగులనే సప్త అశ్వాలుగా మహార్షులు పేర్కొన్నట్లుగా తెలుస్తోంది..చన్నీటి స్నానం చేసే వారి ఆరోగ్యం బాగుంటుందని అందరికి తెలుసు.. దీని వెనుక సూర్యుని ప్రభావం ఎంతో ఉంది.. నదీ, చెరువలలోని నీరు సూర్య కిరణాల తాకిడికి తేజస్సు సంతరించుకుంటుంది.. ఎవరైతే ఆ చన్నీటిని స్నానం చేస్తారో వారు ఆ తేజస్సుని అనుభవించ గలుగుతారు.. సూర్యుని లేలేత కిరణాలు మన శరీరానికి ఎంతో మేలు చేకూరుస్తాయి.. ఈ విషయాన్ని విజ్ఞాన శాస్త్రం కూడా అంగీకరించింది.. మహిళలు కాన్పు అయిన తరువాత నవజాత శిశువుకి కామెర్లు సంభవిస్తే. ప్రతిరోజూ సూర్యోదయకాలంలో పది నిమిషాలు చొప్పున పది రోజులు పాటు ఎండలో ఉంచినట్లయితే వ్యాధి తగ్గు ముఖం పడుతుందని వైద్యులు చెబుతుంటారు.. అది చాలా మంది తల్లులకు తెలుసు.. సూర్యుడు లేనట్లయితే భూమిపై జీవరాశి మనుగడ ఉండదు.. సూర్యుడు జీవరాశికి కావల్సిన అన్ని రకాల అవసరాలను తీర్చి ఈ భూమండలాన్ని కాపాడుతున్నాడు.. అందుకే ఆ దినకరుడి ఆరాధన ఆచారంగా వస్తోంది.. సూర్య భగవానుడు నిత్య దర్శనవిస్తూ ప్రత్యక్ష దైవంగా పూజలందు కుంటున్నాడు.. ఈ దినకరుడు రెండు, మూడు రోజులు దర్శన మివ్వకపోతే లోకాలు తల్లడిల్లిపోతాయాయి.. సూర్యుని మూడు దశలైన సూర్యోదయం, మధ్యాహ్నం, సూర్యాస్తమయం సృష్టి, లయలను పోలి ఉంటాయని వేద పండితులు ద్వారా తెలుస్తోంది..సూర్య కిరణాలు సూర్యుని నుండి వచ్చే కిరణాలు సప్తజ్ఞాన భూమికలు..

**లోకభాందవుని జన్మదినం సప్తమి:**
రోహిణీ నక్షత్రంలో, ఆదివారం, మాఘ శుద్ధ సప్తమి తిథినాడు సూర్యభగవానుడు జన్మించాడని ఉవాచ.. అయితే అప్పటికున్న కాలమానం ప్రకారం ఈ నిర్ణయం చేసారని పెద్దలు చెబుతున్నారు.. సూర్యదేవుని తండ్రి కశ్యప ప్రజాపతి, సంజ్ఞ, ఛాయ ఆయన భార్యలు (పద్మిని, ఉష పేర్లు కూడా కొంత మంది చెబుతారు) యమధర్మరాజు, శనీశ్వరుడు ఆయన కుమారులు, జల ప్రళయానందరం వైవస్వత మనువుకు సప్త అశ్వాలతో కూడిన రథంలో సూర్య భగవానుడు దర్శనమిచ్చే రోజునే రథసప్తమి అని వ్యవహారిస్తారని సూర్య పురాణం తెలియజేస్తున్నది..మాఘశుద్ధ షష్టినాడు ఉపవాసం చేసి, సప్తమినాడు సూర్యోపాసన చేస్తే జన్మజన్మాంతర పాపాలు నశిస్తాయని పురోహితులు తెలుపుతున్నారు..ఈ రోజు తైల పదార్థాలు నిషిద్ధం, భవిష్యోత్తర పురాణంలో శ్రీకృష్ణ భగవానుడే స్వయంగా సూర్యోపాసన ప్రాముఖ్యాన్ని ధర్మరాజుకు వివరించినట్లు భారతంలో ఉంది.. సూర్య భగవానుని అనుగ్రహానికై ఈ రోజు చేసే పూజకు, ఉపవాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది.. శ్రీమన్నారాయణుని రెండు కనులు సూర్య, చంద్రులుగా సెర్కొంటారు.. అందుకే సూర్యుని కిరణాలు శ్రీమన్నారాయణుని కరుణా కటాక్ష వీక్షణాలుగా భావించి ఆరాధిస్తారు.. రథ సప్తమినాటి నుండి చలి తగ్గు ముఖం పడుతుంది..వేడి క్రమంగా అధికమవుతుంది.. అందుకే పూర్వకాలంలో రాజులు రథ సప్తమి నాటి నుండి యుద్దాలకు సన్నద్ధమయ్యేవారు.. అందుకు సూచనగా రథాలను సిద్ధం చేసుకునేవారు.. సూర్యరశ్మి లభ్యత పెరిగి పంట దిగుబడి కూడా పెరుగుతుంది..

**పురాణాల్లో దాగి ఉన్న సైన్సు:**
భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్లు దూరంలో ఉన్న సూర్యుని కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు.. అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు..

ఇక పూరాణ కథనం ప్రకారం బాల్యంలో హనుమంతుడు సూర్యుడిని ఎర్రని తినే పండు అనుకుని తిందామనే ఉద్దేశ్యంతో అక్కడికి ఎగిరి వెళ్లాడంటారు.. అందుకోసం హనుమంతుడు వెళ్లిన దూరాన్ని యుగ సహస్ర యోజన పరభాను అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతున్నారు.. దీన్ని లెక్క కడితే యుగం.. 12,000 ఏళ్లు.. సహస్రం 1,000, యోజనం 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు కలిపి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు.. ఇది ఖగోళశాస్త్రవేతలు చెబుతున్న 14.98 కోట్ల కిలోమీటర్లకు దాదాపు సరిపోతుంది..

సూర్యకాంతి ఏడు వర్ణాల కలయిక సప్తఅశ్వాలు:–
సూర్యకాంతి ఏడు వర్ణాల కలయిక అని వైజ్ఞానికులు చెబుతుంటే సూర్యభగవానుడు ఏడు గుర్రాలున్న రథం మీద లోక సంచారం చేస్తాడని వేద వాఙ్మయం చెబుతుంది..

**రథానికున్న ఏడు గుర్రాల పేర్లు**
1.గాయత్రి, 2. త్రిష్టుపు, 3.అనుష్టుపు, 4.జగతి, 5.పంక్తి, 6.బృహతి, 7.ఉష్ణిక్కు,
వీటి రూపాలు సప్త వర్ణాలకు పరి పోలుతాయి..

ఇక సూర్యుడి రథానికి ఉన్న ఇరుసు పగలు, రాత్రికి ప్రతీక అని, చక్రాలకున్న ఆరు ఆకులు ఆరు రుతువులకు, ధ్వజం ధర్మానికి ప్రతీకలని పురాణాల్లో ఉంది.. అందుకే సూర్యుడి జన్మదినాన్ని ఆయన పేరుతో కాకుండా రథ సప్తమి అని పిలుస్తారు..

ఈ రోజు నుండి ఆదిత్యుని శక్తి భూమికి పుష్కలంగా లభిస్తుంది.. సర్వదేవతామయుడైన ఆదిత్యుని ఆరాధించడం చేత తేజస్సు, ఐశ్వర్యం, ఆరోగ్యం సమృద్ధిగా లభిస్తాయి.. ఈ రోజు సూర్యోదయ స్నానంతో సప్త జన్మల పాపాలు నశించి, రోగం, శోకం వంటి ఇబ్బందులు తొలగుతాయి..ఈ రోజు ఉపవాసముండి సూర్య సంబంధమగు రథోత్సవాది కార్యక్రమంలలో పాల్గొన్నాలి.. రథసప్తమి వ్రతముచే సూర్య భగవానుని అనుగ్రహముచే ఆయురారోగ్యాది సకల సంపదలు పొందుతారని పురణ ప్రభోధం.. జీవకోటి మనుగడకు ఆధారభూతమైన శ్రీసూర్య నారాయణునికి ప్రీతిపాత్రమైన రథసప్తమినాడు ఆరాధించి అనేక శుభాలను పొందుద్దాం..

# కమ్యూనిటీ కాంటాక్టింగ్ పద్ధతి ద్వారా జలజీవన్ మిషన్ పనుల నిర్వహణ




**గడివేముల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారంనాడు జలజీవన్ మిషన్ పనుల నిర్వహణలో కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ పద్ధతిపైన అవగాహన సదస్సును ఈఓపీఆర్‌డీ అబ్దుల్‌ఖాలిక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జల జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ విభాగం జిల్లా సమన్వయ కర్త వి.భీమ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనుల నిర్వహణకు గ్రామస్థాయిలో గ్రామ జల సంఘాలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ పద్ధతి ద్వారా పనులను నిర్వహించి ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిని ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీరును అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పద్ధతి ద్వారా పనులను అమలు చేయడంలో గ్రామీణ నీరు మరియు పరిశుద్ధ శాఖ విభాగం నోడల్ ఏజెన్సీగా ఉండి పనులను పర్యవేక్షణ చేయడం, పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీన జలసంఘం ఏర్పాటులో భాగంగా 9 మంది డ్వాక్రా మహిళలు సభ్యులుగానూ స్థానిక ఇంజనీరింగ్ అసిస్టెంట్ మెంబర్ కన్వీనర్ గానూ పంచాయతీ సెక్రటరీ ఎక్స్ అఫిషియోగానూ ఉండి కమిటీని ఏర్పాటు చేసుకుని జేజేయంపనులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ముందస్తుగా ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి యువజన సంఘాల నాయకులకు పోలీసుల ద్వారా నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నజగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సాధన కమిటీ కన్వీనర్ యం.తాహేర్‌వలీ, ప్రజాసంఘాల నాయకులు నాగరాజు, శ్రీనివాస్, వీరేష్, సూర్య, ఉదయ్, నవీన్, తిరుమలేష్, అనిల్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య విద్యార్థుల సమస్య, రాయలసీమ్ప్రరాంత సమసయలు, ఇతర ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే ప్రజాసంగాల నాయకులకు ముందస్తు నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యను మానుకోవాలని, ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులకు ప్రజలు స్వచ్ఛందంగా వినతులను స్వీకరించేందుకు స్వేచ్ఛను కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సిద్ధమనే బ్యానర్లు వేసుకున్న ముఖ్యమంత్రి రాజ్యాంగ హక్కులు కాలరాయడానికి సిద్ధమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా చాలీచాలని ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమేనన్నారు. కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ఎన్నడూ లేనివిధంగా జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీసుల ద్వారా ముందస్తు అరెస్టులు నోటీసులు జారీ చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకుఉ రవితేజ, వెంకటేష్, మహేష్, బాలు, రమేష్ పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు అల్ట్రాటెక్ కృషి

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి అల్ట్రాటెక్ పరిశ్రమ తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తుందని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ వసుంధర లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు మీనాక్షి పేర్కొన్నారు.గురువారం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో అల్లాటెక్ సిమెంట్ పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటుచేసిన మహిళ మగ్గం శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు ప్రత్యేక సర్టిఫికెట్లను అందజేశారు.గత మూడు నెలలుగా మహిళలకు మగ్గం శిక్షణ కార్యక్రమాలను అంకిరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించినట్లు అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ యూనిట్‌హెడ్ సజేంద్ర కుమార్ వెల్లడించారు.మహిళలకు గతంలో సైతం అనేక కుట్లు,అల్లికలకు సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ దత్తత గ్రామాల్లో గ్రామాల అభివృద్ధితోపాటు మహిళల ఆర్థిక వృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సీఎస్ఆర్ ప్రతినిధులు గోపాల్‌రెడ్డి,బనగానపల్లె రోజారమణి,వసుంధర లేడీస్ క్లబ్ సభ్యులు,పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# చిట్యాలలో ఉరుసు ఉత్సవాలు

**క్రిష్ణగిరి, ఫిభ్రవరి15, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో ఈనెల23వ తేది నుంచి 25వ తేది వరకు తా త లాలుస్వామి ఉరుసు మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగునని గ్రామపెద్దలు ఉత్సవ కమీటీసభ్యులు తెలిపారు.ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు.రేలరేలారే కార్యక్రమాలు,డ్రామా కార్యక్రమాలు,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఉంటాయన్నారు.అలాగే పాలపండ్ల ఎద్దుల పోటీలు నిర్వహిస్తామన్నారు.ఈ ఉరుసు ఉత్సవాలకు భక్తులకు అన్నప్రసాదాలు ఉంటాయన్నారు.కావున భక్తులు అదిక సంఖ్యలో పాల్గోని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

# తెదేపాలో చేరిన మైనారిటీలు ఆటోయూనియన్ నాయకులు

**వెల్దుర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీలు,ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు సమక్షంలో తెదేపాలో చేరారు.వెలుర్తి మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పత్తికొండలో కెఇ శ్యాంబాబు వద్ద పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు రాబోవు ఎన్నికల్లో పార్టీ కోసం శ్రమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి, తెదేపా నాయకులు కలుగోట్ల రామక్రిష్ణ,రాఘవేంద్రగౌడ్,పార్టీలో చేరిన ముల్ల ఉస్మాన్‌బాష, ముల్ల బషీర్,సుభాన్,ముల్ల ఖాజామోహిద్దీన్,మసాలా మౌలాలి,మౌలాలి, మహబూబ్‌బాష, ఖాజాహుస్సేన్, షేక్.సుభాన్,ఆటో యూనియన్ నాయకులు క్రిష్ణ,సురేష్,బాలరాజు యాదవ్,మధుశేఖర్,రాజు,పరుశరాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపోరుయాత్రను విజయవంతం చేద్దాం



**నంద్యాల, ఫి బ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రవ్యాప్తంగా బిజెపి చేపడుతున్న ప్రజాపోరు యాత్రను విజయవంతం చేద్దామని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పిలుపునిచ్చారు. రాష్ట్ర బిజెపి పార్టీ అదేశాల మేరకు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ, జిల్లా బిజెపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి, నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ప్రారంభించిన ప్రజాపోరు కార్యక్రమాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 21 నుంచి ప్రారంభించి 29న ముగుస్తుందన్నారు. నియోజకవర్గంలో 50 సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రచార రథం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు. ప్రజాపోరు కార్యక్రమ రూట్‌మ్యాప్, కార్యకర్తల అభిప్రాయం, నంద్యాల అసెంబ్లీ పరిధిలో ప్రధాన సమస్యలు కరపత్రాల ద్వారా రూపకల్పనపై సమావేశంలో చర్చించారు. బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కశెట్టి కృష్ణమూర్తి, చంద్రశేఖర్, మేడా మురళీధర్, రామకృష్ణారెడ్డి, స్వాతి రాయల్, ఉపేంద్రారెడ్డి, లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షలో కూర్చున్న మాజీ ఎంపిటిసి

**మద్దికెర, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో హెచ్‌పి పెట్రోల్ బంక్ గత ఏడు రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నటువంటి కోరికలు న్యాయమైనవని తెలుసుకుని దీక్షలో మాజీ ఎంపిటిసి కృష్ణ కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశలతోనే మేము జీవిస్తున్నామని నేడు మేము జీవిస్తున్నామంటే మాకు దేవుడు ఆ అంబేద్కర్ అని అన్నారు. ఎస్సిలు న్యాయంగా గత ఏడురోజుల నుండి దీక్ష చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తనట్లుగా ప్రభుత్వాలు,అధికారులు వ్యవహరిస్తూ ఉండడం సమంజసం కాదన్నారు. గతంలో సాయినగర్ నందు ఎస్సిలకు ఒక ప్లాట్ కూడా కేటాయించలేకపోవడం వల్ల ప్రస్తుతం 444–2/బి నందు గల స్థలం ఎస్సిలకు కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్ర,మండల అధ్యక్షుడు యడవలి రాము,నాగేష్,ఉమా,బొజ్జన్న, ఉలిగప్ప,అశోక్,రఘు,రాముడు,సునీత,పకీరమ్మ, మల్లేశ్వరమ్మ తదితరులున్నారు.

# డిఎస్సీ-2024 నోటిఫికేషన్‌పై హైకోర్టులో వ్యాజ్యం దాఖలు

**-ఫీజు చెల్లించిన విద్యార్థుల పరిస్థితి అయోమయం**

నంద్యాల విద్య, ఫి బ్రవరి 15, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా జారీచేసి ఉపాధ్యాయుల నోటీఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టులో గురువారం వ్యాజ్యం దాఖలు అయింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం టీచర్ ట్రైనింగ్ చేసిన వారు మాత్రమే ప్రాథమిక టీచర్లకు అర్హులు. అయితే ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో బిఈడి చేసిన వారు సైతం ఎజ్జీటి టీచర్‌పోస్టులకు డిఈడి అభ్యర్థులను కూడ అనుమతించడం సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేమన్న పిటిషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈమేరకు ఈపరీక్షలకు బిఈడి అభ్యర్థులను అనుమతించడం వల్ల 10 లక్షల మంది డిఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దేశ అత్యన్నత న్యాయస్థానం, ఎన్‌సిటిఈ నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం ఖాళీల ప్రక్రియ చేపట్టిందని పిటిషనర్ వాపోయారు. తప్పుల తడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాది మంది జీవితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అడుకుంటుందన్న పిటిషనర్ అయిన ప్రకాశం జిల్లాకు చెందిన బొల్లా సురేష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ ఈవిషయంపై అత్యవసర విచారణ చేపట్టాలి అంటూ హైకోర్టు రిజిష్టర్‌ను కోరనున్న పిటిషనర్ తరుపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ఈపిటిషన్‌పై శుక్రవారం వాదనలుజరిగే అవకాశం ఉందన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన కొద్దిరోజుల్లోనే పరీక్షలకు సన్నద్ధం కావాలి అంటూ రాజకీయ ప్రయోజనాలతో ఈ నోటీఫికేషన్ విడుదల చేశారన్న పిటిషనర్ నా యవాది జడ శ్రావన్‌కుమార్ తెలిపారు.

# సిద్ధం సిద్ధం ఎన్నికలకు సిద్ధం -ఎమ్మెల్యే శిల్పా





**నంద్యాల క్రైం, ఫి బ్రవరి 15, ప్రభాతవార్తః** రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైయస్ఆర్ కళ్యాణమండపంలో రా ష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్రబెస్త సంఘ డైరెక్టరు చంద్రశేఖర్, సునీత అమృత్‌రాజు, శశికళారెడ్డి, అప్కోడైరెక్టరు సుబ్బరాయుడు, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్‌లు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, బసవేశ్వర్‌రెడ్డిలతో కలిసి ప్రథమనంది దేవాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర ్బంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ జగనన్న పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు చేరవేసేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మంచి చేసిన జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని ఒక యుద్ధ సైనికులుగా పోరాటం చేయాని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన దెంతలూరు సిద్ధం సభలో 5 లక్షలకు పైగా పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు హాజరయి దిగ్విజయం చేశారన్నారు. రాయలసీమలోని అనంతపురంలో ఈనెల 18న జరిగే సిద్ధం సభలో లక్షలాది మంది తరలిరావాలని కోరారు. నేను సిద్ధంగా ఉన్నాను మీరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వై నాట్ 175కు 175 సీట్లు గెలవడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఢీకొట్టెందుకు అందరు కలిసివస్తున్న పార్టీలకు అందరు ఎదురుదెబ్బ కొట్టాలనా న్నరు.

# కార్తికేయునికి ప్రత్యేక పూజలు

**మద్దికెర, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత కొలిచిన వారికి కొంగుబంగారంగా,సంతాన వరుదుడై వెలుగొందుతున్న శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గాయత్రీమాత ఆలయానికి మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు



**ఆస్పరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శంకరబండ గ్రామం నుండి రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీ గాయత్రీమాత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను గురువారం ప్రారంభించినట్లు సర్పంచ్ విజయలక్ష్మి,వైసిపి మండల కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిపి సుంకర ఉమాదేవి సహకారంతో ఎంపిపి నిధులు రూ.5లక్షలతో జెసిబి ద్వారా పైప్‌లైన్ ప్రారంభించామన్నారు. అమ్మవారి ఆలయం దగ్గర మంచి నీటి సమస్య ఉందని తమ దృష్టికి తీసుకురావడంతో మా గ్రామం నుండి శ్రీ గాయత్రీదేవి ఆలయం వరకు పైప్‌లైన్ వేసి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీనివాస్‌రెడ్డి,మాధవకృష్ణ,ఉప సర్పంచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయం పడకండ్లలో 5తరగతి, ఇంటర్‌లకు ప్రవేశాలు

ం



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం పడకండ్లలో 2024-25 విద్యాసంవత ్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఈనెల 23వ తేదిలోపల ధరఖాస్తులు చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ పిరదోస్ అంజుం తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత ్సరానికి ఐదవతరగతిలో 80 సీట్లకు గాను ఈపాటికే 184 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 23 చివరితేది వరకు ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అలాగే ఇంటర్మీడియట్ 2024-25 విద్యాసంవత ్సరానికి ఎంపిసిలో 40 సీట్లకు, బైపీసిలో 40 సీట్లకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అసక్తిగల విద్యార్థులు విద్యార్హతల సర్టిఫికెట్లతో హెచ్‌టిటిపిఎస్// ఏపీడిఆర్‌ఎజిసిఈటి. ఏపీసిటిఎస్‌ఎస్.ఇన్ ద్వారా అన్‌లైన్ గానీ, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రం దా ్వరా ధరఖాస్తులు సమర్పించాలన్నారు. 2024 మార్చి 10న నిర్వహించు ప్రవేశపరీక్షలోని మార్కుల అధారంగా సీట్లు కేటాయింపబడతాయని ఆమె తెలిపారు.

# మండల విద్యాధికారిని కలిసిన ఎస్‌టియు మండల శాఖ



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** నూతన మండల విద్యాశాఖాధికారి-1గా నియమితులైన జి రాజేంద్రప్రసాద్‌ను ఎస్‌టియు మండల శాఖ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ బి మహదేవప్ప మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న మాట్లాడుతూ సంపాదిత సెలవులను నగదుగా మార్చుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శి బి గోపాల్ మాట్లాడుతూ నాడు-నేడు ఫేజ్-1లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులకు నగదు రహిత సంపాదిత సెలవులు సేవా పుస్తకంలో ఎంటర్ చేయాలన్నారు. సమస్యలకు మండల విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందిస్తూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ నాయకుడు సత్యన్న,అబ్దుల్ నబీ,సూర్యుడు,ఈరప్ప,రామ్మోహన్‌రెడ్డి,షేక్షావలి, రామాంజనేయులు, చిరంజీవి, లక్ష్మన్న,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం - ఎంపిడివో శివరామయ్య



**బనగానపల్లె, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని వాలంటీర్లకు నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో శివరామయ్య గురువారం వెల్లడించారు. బనగానపల్లె మండల అధ్యక్షురాలు మానసవీణ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కావునా మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

## 16న ప్యాపిలిలో ఉచిత వైద్యశిబిరం



**ప్యాపిలి ఫిబ్రవరి15(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని వరుణ్ ప్రథమ చికిత్స కేంద్రంలో ఈ నెల 16న శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టరు వరుణ్‌కుమా ర్ తెలిపారు. స్థానిక వైద్యశాలలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కర్నూలు కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్పెషలిస్టు డాక్టర్లు ఉచితంగా రోగులను పరీక్షించి బిసి, షుగర్, గుండెకు సంబంధించినన ఈసిజజి, టుడి ఎకో పరీక్షలను ఉచితంగా చేస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మధ్యంతర భృతి 30 శాతం తక్షణమే ప్రకటించాలి



**గడివేముల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** పీఆర్‌సీ నివేదిక ఆలస్యమవుతున్నందన ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్‌లకు ప్రస్తుత ధరలను బట్టి 30 శాతం మధ్యంతర భృతి(ఐఆర్) తక్షణమే ప్రకటింఇ అమలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏపీ జేఏసీ నాయకులు నగిరి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గడివేముల మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏపీ జేఏసీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, డీఏ మరియు పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పున:రుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు 57 ప్రకారం 2004 సెప్టెంబర్ 1వ తేదీ కంటే ముందే నియామకమై ఆ తర్వాత ఉద్యోగంలో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. అలాగే ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటీస్ విధానాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమైన విధానమని తక్షణమే ఉపసంహ రించుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 20 వేల కోట్ల రూపాయలు ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏపీ జేఏసీ కార్యాచరణలో భాగంగా ఈనెల 17వ తేదీన తాలూకా స్థాయిలో, 20వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జె.రాజేంద్రప్రసాద్, ఏపీటీఎఫ్ గడివేముల మండలశాఖ అధ్యక్షులు ఎల్.బాలస్వామి, జిల్లా కౌన్సిలర్ ఎం.ప్రతాపరెడ్డి, జిల్లా మహిళా ప్రతినిధి యు.కవిత, లక్ష్మిదేవి, బి.రాంపుల్లారెడ్డి, మారెన్న, శ్రీరాములు, చంద్రావతి, కోమలమ్మ, పుష్పకుమారి, ఆదిశేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు భూమి పూజ



**కోడుమూరు,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు విడుదల చేసిన నిధులతో చేపట్టే పనులకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాలకు కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి హాజరవుతున్నారని కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా స్థానిక శ్రీశ్రీ తుమ్మిళ్ల వెంకటరామిరెడ్డి తాత సన్నిధిలో జరిగే ఆరాధనోత్సవాలకు ఇక్కడకు వచ్చి ప్రత్యేక పూజలు గావిస్తారన్నారు. ఆ తరువాత పట్టణంలోని సుందరయ్య నగర్ దగ్గర,గొల్ల వీధిలల్లో సి.సి రోడ్డు నిర్మాణాలకు భూమి పూజలను గావిస్తారనా న్రు. ఆ తరువాత స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం చేపట్టే ఆసరా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని ఆయా పొదుపు సంఘాల కింద పనిచేసే పొదుపు మహిళలు,వైసీపీ పార్టీ సర్పంచులు,ఎంపిటీసీలు,నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావలని రమేష్ నాయుడు పిలుపునిచ్చారు.

## జిల్లాస్థాయి కబడ్డీ విజేతగా ప్యాపిలి జట్టు



**బేతంచెర్ల,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్యాపిలి మండలం జట్టు విజేతగా నిలిచింది .గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ సంద ర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో పలు జట్లు హోరాహోరీగా పోరాడాయి.చివరిగా ప్యాపిలి జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ.15వేలు, చనుగొండ్ల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.10వేలు,బ్రాహ్మణపల్లె జట్టు తృతీయస్థానంలో నిలిచి రూ.7వేలు,తమ్మరాజుపల్లె జట్టు చతుర్ధ స్థానంలో నిలిచి రూ.5వేలు,బొంతిరాళ్ల జట్టు పంచమ స్థానంలో నిలిచి రూ.3వేలు గెలుచుకున్నాయి. నిర్వాహకులు నగదు బహుమతిని అందజేయడం జరిగింది.ఇందులో గెలుపొందిన వారికి నగదును అందజేశారు.ముందుగా బేతంచెర్ల సీఐ ప్రీతమ్‌రెడ్డి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగరాజు,గ్రామ పెద్దలు,లక్ష్మన్న,మద్దయ్య,ఎర్రమల తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ (16381) నంబర్ గల రైలులో కర్ణాటక మద్యం తరలిస్తున్న ఆదోని పట్టణానికి చెందిన బోయ కుమార్, బోయ శంకర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు రైలే వ్ ఎస్ఐ గోపాల్ తెలిపారు. రైలులో తరలిస్తుండగా ఆదోని రైలే వ్స్టేషన్‌లో ప్లాట్ ఫాం-1లో బయటకు తీసుకెళ్తుండగా తనిఖీలు చేశామన్నారు. వారి వద్ద నుంచి 90ఎం.ఎల్. పరిమాణం గల 384 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వాటి విలువ రూ.19,200గా ఉందన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. ఈ దాడుల్లో రైలే వ్ పోలీసు సిబ్బంది సాయి, హుసేన్, లియకత్ ఆలీ, గాదిలింగ, మహేంద్రలు పాల్గొన్నారు.

## ఆవుకు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌బాబు



**ఆవుకు, ఫి బ్రవరి 15, ప్రభాతవార్త:** ఆవుకు మండలం ఎస్ఐగా కిరణ్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా మాదవ రంలో పనిచేస్తున్న కిరణ్‌బాబును ఆవుకు ఎస్ఐగా నియమితుల య్యారు. ఈసందర ్భంగా ఎస్ఐ కిరణ్‌బాబు మాట్లాడుతూ మండలంలో ప్రజలు శాంతియుతంగా స్వేచ్ఛాగా జీవించేందుకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉన్నతాధికారుల అదేశాల మేరకు తగుచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఏవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ప్రజల స్వేచ్ఛా జీవనానికి ఇబ ్బందులు కలుగజేస్తే అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## విద్యార్థి అల్లరి చేస్తున్నాడంటూ కర్రతో కొట్టిన ప్రిన్సిపల్



**ఆలూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న కె జశ్వంత్ అనే విద్యార్థి అల్లరి చేస్తున్నాడని ప్రిన్సిపల్ బండలు తుడిచే కర్రతో ఆ విద్యార్థి చేతిపై తీవ్రంగా కొట్టి చేయిలేపడానికి కూడా రాకుండ గాయపరిచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని విద్యార్థి తండ్రి భాస్కర్,విద్యార్థి సంఘం నాయకులు గోవర్ధన్,మైనాలు తెలిపారు. ఈ సంఘటన జరిగి 3రోజులపైన అయ్యిందని విద్యార్థి ప్రిన్సిపల్ భయంతోనే ఇంట్లో చెప్పకుండ ఈ విషయాన్ని దాచి పెట్టాడని అయితే పాఠశాలకు ఎందుకు వెళ్లడం లేదని జశ వ్ంత్‌ను తల్లిదండ్రులు గట్టిగా మందలించి అడగడంతో జరిగిన విషయం తల్లిదండ్రులకు జశ్వంత్ వివరించాడన్నారు. సంఘటన గురించి తెలుసుకున్న జశ్వంత్ తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు గురువారం పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ చేసిన అఘాయిత్యం గురించి అడిగితే పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తాము ఏ విద్యార్థిని కొట్టలేదని ఇంట్లో వారే ఏదో చేసి పాఠశాలపై ఈ విధంగా రావడం మంచిది కాదని జశ్వంత్ తల్లిదండ్రులపైన ప్రిన్సిపల్ చిందులు వేయడంతో విద్యార్థి తల్లిదండ్రులు,విద్యార్థి సంఘం నాయకులు చేసేదేమీ లేక సాయిశ్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్‌పై ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని సిఐ పేర్కొన్నారు. అయితే గతంలో కూడా ఇలాంటి ఫిర్యాదులు ఎన్నో అందాయని వాటిని ఎవ్వరు పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు. అంతేకాకుండ ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే పాఠశాలపై బోర్డుపై సాయిశ్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని ఉంటూ పాఠశాల విద్యార్థులు,ప్రిన్సిపల్,సిబ్బంది మెడలో మాత్రం శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని ఐడి కార్డులు ఉండడం గమనార్హం.

## జలజీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీరు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జలజీవన్ మిషన్ ద్వారా నీటికొరత తీర్చి ప్రతి ఇంటికి మంచినీరు అందించేందకు పంచాయితీ కార్యద ర్శులు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు చొరవచూ పాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ మురళీదరన్, జిల్లా జలసం ఘం ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీ డిఓ వెంకటరమణారెడ్డి, ఇఓపిఆర్డీ తాహిర్ వుశేన్ అన్నా రు. గురువారం జలజీవన్ మిషన్ కాంట్రాక్టర్ సిస్టం ద్వారా గ్రామప్రజలను కలుపుకొని జలంసఘాలు ఏర్పా టు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు నీటికొరత తీర్చేందుకు ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడిఓ కార్యాలయ సభాభ వనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలతో మమేకమై జలసంఘాలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కృషిచేయా లన్నారు. సిబ్బంది విధులను సక్రమంగా నిర వ్హించి జలజీవన్ మిషన్ సిస్టంను విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రామకృష్ణనాయక్, ఏపీఎం ప్రసాద్, పిఎస్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## హట్టహాసంగా 56వ ఉమ్మడి కర్నూలు ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక ప్రారంభం



**పగిడ్యాల, ఫిబ్రవరి 15,ప్రభాతార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో 56వ ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్ర మం గురువారం పాఠశాలప్రధానోపాధ్యా యులు కె.మధుసూధనరావు ఆద్వర్యంలో ప్రారం భించారు. ముఖ్యఅతిధితులుగా మండల విద్యాశా ఖాధికారి పి.సుభాన్,మండల విద్యాశాఖాధికారి -2 మురళీమోహన్‌రెడ్డి శేషన్నలు హజరయ్యారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో నిరంతరం క్రీడాకారుల ఎంపిక కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. క్రీడాకారులనుప్రోత్సహిస్తున్న ఉమ్మడి కరూ ్నలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావుకృతజ్ఞతలు తెలపారు. ఈకార్యక్రమంలో ఖో-ఖో అసోషియేషన్ అధ్యక్షులు శంకర్, కార్యదర్శి ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, క్రీడా శ్రీతోకలపీతాంబరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట నిర్వహించే రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలలో పాల్గొనడం జరుగుతుందనీ కావున క్రీడాకారులు మంచి శిక్షణ పొంది జిల్లాలకు మంచి పేరు తేవాలనీ ఫిజికల్‌డైరెక్టర్ కృష్ణ అశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ముఖ్యమంత్రి జగన్



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని సాధన కమిటీ కన్వి నర్ యం తాహెర్‌వలి,ప్రజాసంఘాల నాయకులు నాగరాజు,శ్రీనివాస్,వీరేష్,సూర్య,ఉదయ్,నవీన్, తిరుమలేష్,అనిల్‌లు మండిపడ్డారు. సిఎం జగన్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్బంగా ముందస్తుగా ప్రజా సంఘాల నాయకులు,విద్యార్థి,యువజన సంఘాల నాయకులకు పోలీసుల ద్వారా నోటీసులు జారీ చేయడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సిఎం జగన్ కాలరాస్తున్నాడన్నారు. నిరుద్యోగ సమస ్య,విద్యార్థుల సమస్య,రాయలసీమ ప్రాంత సమస్యలు,ఇతర ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేసే ప్రజాసంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్దమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యను మానుకోవాలని ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులకు ప్రజలు స్వచ్చంధంగా వినతులను స్వీకరించేందుకు స్వేచ్చను కల్పించాలని కోరారు. చాలీచాలని ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమేనన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండ నిర్లక్ష్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి,యువజన ప్రజాసంఘాల నాయకులు రవి,తేజ,వెంకటేష్,మహేష్,బాలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17న జేఏసీ ధర్నాను జయప్రదం చేయండి



**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి15,ప్రభా తవార్త:** ఏపీజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల డిమాండ్ల పరిష్కారం కొరకు తలపెట్టిన తాలుకాస్థాయి ధర్నాను విజ యవంతం చేయాలని ఏపీజేఏసీ సభ్యులు కోరారు.గురువారం బనగాన పల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బనగానపల్లె తాలుకా ఎన్‌జీవో అధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు,ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు,నంద్యాల జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.మాధవస్వామిల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల డిమాండ్ల పరిష్కారం కొరకు ఏపీజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 17వ తేదిన తాలుకాస్థాయిలో ధర్నాను చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఈ ధర్నాలో ఉద్యోగ,ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు యూటీఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు సత్యప్రకాష్,ఏపీటీఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు ఎన్.మధుసూదన్‌రావు,ఎన్‌జీవో తాలుకా కార్యదర్శి అల్తాఫ్,ఏపీఎన్‌జీవో అసోసియేషన్ అధ్యక్షులు దాదాబాషా,ఎస్టీయు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర జోనల్ ఇంచార్జీగా బిలావత్ శంకర్‌నాయక్



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** వైయస్ఆర్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర జోనల్ ఇంచార్జీగా బిలావత్ శంకర్‌నాయక్‌కు నియమించింది. బడుగు బలహీనవర్గాలన్ని ఆర్థికంగా రాజకీయంగా అన్నివిధాలుగా ముందుండాలన్న ధృడసంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని బిలావత్ శంకర్‌నాయక్ తెలిపారు. గతంలో అనేక ప్రభుత్వాలు గిరిజనులకు రాజకీయ రంగంలో పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. మానవులంతా సమానమే అన్న అలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారని గిరిజనులు ఆయన రుణం తీర్చుకుంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. నాకు రాష్ట్ర ఎస్టీసెల్ జోనల్ ఇంచార్జీగా ఎమ్మెల్యే సహాయంతో వచ్చిందని ఈసందర ్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ప్రతే ్యక ధన్యవాదాలు తెలిపారు. 14 నియోజకవర్గాల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషిచేస్తానని బిలావత్ శంకర్‌నాయక్ అన్నారు.

## 12వ పిఆర్‌సిలో మద్యంతర భృతి చెల్లించాలి



**పత్తికొండ,ఫిబ్రవరి 15,ప్రభా తవార్త :** 12వ పిఆర్‌సిలో మద్యంతర భృతి 30శాతం తక్షణమే చెల్లించాలని జేఏసి చైర్మన్ సాయిబాబా డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండ తాలుక జేఏసి ఆద్వర్యంలో భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు జిపిఎఫ్,ఏపిజిఎల్ఐ,పిఆర్‌సి,డిఏ అరియర్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన మెడికల్ బిల్స్,నాలుగేళ్ల నుండి రావాల్సిన టిఏ,డిఏ బిల్లులు,సరెండర్ లీవులు కానీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం పేస్కేల్ ఇవ్వాలన్నారు. అలాగే అన్ని నెట్‌వర్ క్ హస్పిటల్స్‌లో ఈహెచ్ఎస్ కార్డు ద్వారా నగదు రహిత వైద్యం అందించాలన్నారు. ఉద్యోగులు,ఉపాధ్యాయులకు ఇంటిస్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ-పంచాయతీరాజ్ టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు,రేపు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాట నేరవేర్చడంలో సిఎం విఫలం



**ఆత్మకూరు ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాట నేరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విఫలమైయారని ఆత్మకూరు తాలుక జేఏసి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఎపి ఎన్‌జిఓ తాలుక కార్యదర్శి సాజిద్‌బాషలు అన్నారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు తమకు రావాల్సిన న్యాయమైన డిమాండ్లపై నల్లబ్యాడ్జిల తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జేఏసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మద్యాహ్న బోజన సమయంలో తమ హాక్కుల కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరి గిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రభుత్వ ఉదో ్యగులను చిన్న చూపు చూడ డం తగదన్నారు. 12వ పిఆర్‌సిలో మద్యంతర భృతి 30శాతం తక్షణమే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుదల చేయాలన్నారు. 11వ పిఆర్‌సి అరియార్స్, సరెండర్ లీవ్స్, సిపిఎస్ రద్దు చేసి ఓపి ఎస్‌ను అమలు చేసి 1.9.2004 ముందు నోటిఫికేషన్ ద్వార నియామకం పోందిన ఉద్యోగ, ఉపాధ్యాయు లకు ఓపిఎస్ అమలు చేసి పెన్షన్‌లకు ఆడిషనల్ క్వాంటం 70 నుంచి 75 ఏళ్ళు వయస్సు ఉన్న వారికి 10శాతం నుంచి 15శాతం మంజూరు చేయాలన్నారు. ప్రతినెల 1వతేదిన జీతాలు, పెన్షన్‌లు చెల్లించే విదం గా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు అచ్చెయ్య, ఎపిఎన్‌జిఓ వైస్ ప్రసిడెంట్ రాజశేఖర్, పలుశాఖలఉద్యోగులు పాల్గోన్నారు.

## మెరుగైన సేవలు అందించేలా బ్యాంక్ అఫ్ బరోడా కృషి




**కర్నూలు విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బ్యాంక్ అఫ్ బరోడా కృషిచేస్తుందని బ్యాంక్ అఫ్ బ్రాంచి రీజినల్ హేడ్ తిరుపతి, రిజియన్ అసిస్టెంటు జనరల్ మేనేజర్ పి అమర్నాధ్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో బ్యాంక్ అఫ్ బరోడా మేనేజర్ సుదర్శన్ అధ్వర్యంలో నూతన బ్రాంచి కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితేష్‌కుమార్, రిజినల్ హెడ్ తిరుపతి, రిజియన్ అసిస్టెంటు జనరల్ మేనేజర్ పి అమర్నాధ్‌రెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టరు ఎన్ సలీం బాష, కల్లూరు ఎంపీడిఓ రమణమూర్తి, ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, అగ్రికల్చర్ అధికారి శ్రీనివాసరెడ్డి, డా.శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటి రీజినల్ మేనేజర్, చీఫ్ మేనేజర్ బి ప్రసాద్, ఉలిందకొండ బ్రాంచి మేనేజర్ మిధున్ చక్రవర్తిలు హాజరయి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు ఈసందర ్భంగా రితేష్‌కుమార్, అమర్నాధ్‌రెడ్డి, మేనేజర్‌లు మాట్లాడుతూ బ్యాంక్ అఫ్ బరోడా ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్నామని తెఇపారు. వాటితో పాటు పొదుపు గ్రూప్ మహిళలు, ఖాతాదారులకు ఆర్థికంగా రుణాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రతే ్యక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు అనంతరం పొదుపు మహిళల రూ.5 కోట్ల రుణం మంజూరు చేసిన చెక్కును విడుదల చేశారు. అనంతరం బ్యాంకు సిబ ్బంది అతిధులకు ఘనంగా సన్మానించారు. పొదుపు మహిళలు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి టీడీపీలో చేరిక....



**మిడుతూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని వైకాపాకు చెందిన పలువురు కార్యకర్తలు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాండ్ర శివానందరెడ్డి గ్రామం అల్లూరులో బిసన్న, వెంకటేలు, కేశాలు, సురేష్, శ్రీకాంత్, శ్రీరాములు, మధు, శివ, జాను, మద్దిలేటి, మహేంద్ర, హరికృష్ణ, సంజన్నలతో పాటు పలువురు వైకాపాలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంగాల శివరామిరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, సుభాన్, బాబుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై నిఘా పెంచిన 'సెబ్'..



:-మద్యం రవాణాపై నిరంతర దాడులు..

:-భారీగా అక్రమ మద్యం పట్టివేత..

**కోసిగి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల నేపథ్యంలో కోసిగి మండలం లోని నదీతీర ప్రాంత గ్రామాలపై సెబ్(స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో) పోలీసులు ప్రత్యేక నిఘాను పెంచారు.. ఇందులో భాగంగా గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత తుంగభద్ర నదిలో నుండి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం దారులపై కోసిగి సెబ్ సిఐ మహబూబ్‌బాష, ఎస్ఐ రమేష్‌బాబులు దాడులు చేసారు.. కాగా నిందితులు పారిపోగా వారికి సంబందించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.. అక్రమంగా తరలిస్తున్న పది టెట్రా ప్యాకెట్ల బాక్సులు, అనగా 960 బుడ్డీలు, అలాగే గత వారం రోజుల క్రితం 12 టెట్రా ప్యాకెట్ల బాక్సులు అనగా 1152 ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు.. ఈ రెండింటి విలువ సుమారు రూ.87వేల వరకు ఉంటుందని సెబ్ సిఐ మహబూబ్‌బాష తెలిపారు..ఈ దాడుల్లో సెబ్ సిబ్బంది హెడ్ కానిస్టేబులు నాగరాజు, కానిస్టేబుల్ నాగరాజు, మధు, తదితరులు పాల్గొన్నారు..

## మెప్మా అధికారులను ఆడుకుంటున్న ఓ ప్రజాప్రతినిధి

-మెప్మా సిబ్బందితో సిక్రెట్‌గా మంతనాలు జరిపిస్తున్న ఓ ప్రజాప్రతినిధి
-మెప్మా అధికారులతో రహస్యంగా సమావేశమయిన ప్రజాప్రతినిధి అనుచరులు
-మాజీ మంత్రి అఖీల ప్రియ



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం నంద్యాల జిల్లాకు చెందిన ఓ ప్రజాప్రతినిధి మెప్మా అధికారులను ఎరగా వాడుకుంటున్నారని ఒక్కొక్కరికి రహస్యంగా మంతనాలు జరిపి పైసలు పంచుతున్నారని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఓటర్లను మభ్యపెట్టేందుకు మెప్మా అధికారులకు డబ్బులను అశచూపించి ఓటర్లను భయ భ్రాంతులకు గురిచేసి ఓట్లు వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె అరోపించారు. మెప్మా అధికారులకు ఒక్కొక్కరికి ఒకరేటు ఫిక్స్‌చేశారని అరోపించారు. సిఎంఎంకు రూ.5 లక్షలు, సిఒలకు రూ.2 లక్షలకు, సిఆర్‌పిలకు ఒక్కొక్కరికి రూ.20 వేలు, ఎస్ఎల్‌పిలకు రూ.30ల చొప్పున అమౌంట్ ఫిక్స్‌చేసినట్లు ఆమె అరోపించారు ఇద్దరు ప్రధాన పాత్రదారులుగా ఉన్న వీరి ద్వారా సొమ్మును పంపిణి చేసేందుకు సిద్ధం చేశారని అరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈవిషయంపై మెప్మా అధికారి విజయభాస్కర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ అడగ్గా మా కార్యాలయం నుంచి మా సిబ్బంది గానీ మేం కానీ ఏవరు ఎటువంటి లావాదేవిలు నిర్వహించలేదని వివరణ ఇచ్చారు. బయటి వ్యక్తులు చేసుకుంటే మాకు సంబంధం లేదని మెప్మా అధికారి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తు దేశానికి వెలుగు




**నంద్యాల విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నేటి బాలబాలికలు పౌష్టికాహారలోపంతో బాధపడకుండా వారిని ఆరోగ్యకరంగా ఉంచేందుకు ఎన్‌జిఓలు చేస్తున్న కృషి అభినందనీయమని చిన్నారుల భవిష్యత్తు దేశానికి వెలుగని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిర్మలా పేర్కొన్నారు. గురువారం పౌష్టికాహారలోపం కలిగిన బాలబాలికలకు కిట్ల పంపిణి కార్యక్రమం నంద్యాల సిడిపిఓ చంద్రకళ, మదర్‌సొసైటి ఫౌండర్ ఎం రామారావు, వరల్డ్ విజన్ ప్రాజెక్టు అఫీసరు తిరుపతిరావులు పాల్గొని పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని పిల్లలకు తప్పనిసరిగా అందించాలని బాలామృతం కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆరోగ్యం పెంచే విధంగా సిబ్బంది కృషిచేయాలని పేర్కొన్నారు. ఎన్‌జిఓ సేవా కార్య క్రమాలు పేద కుటుంబంలో వున్న చిన్నారులకు అందించడం మంచి సాం ప్రదాయం అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం మూలంగా వారు మానసికంగా ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆహారాన్ని ఎలా వండాలో డెమో రూపంలో తయారుచేసి రాగి జావను పిల్లలకు అందించారు.కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, రవికుమార్, జెస్సీ, రత్నకుమారి, అరుణ్‌తో పాటు చిన్నారులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## యాత్ర-2 సినిమా కార్యకర్తలతో చూసిని ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ కార్యకర్తలు, అభిమానులతో కలిసి యాత్ర-2 సినిమా చూశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాలోని సన్నివేశాలను, సంఘటనలను ఆయన అభిమానులతో పంచుకున్నారు. కొంత మంది అభిమానులు హాఫిజ్‌ఖాన్‌తో కలిసి ఈసినిమా చూడడం సంతోషంగా భావించారు. హాఫిజ్‌ఖాన్ అభిమానులు, జగన్ అభిమానులు 12వ వార్డు శివకుమార్ కుటుంబ సభ్యులతో సినిమా చూడడం జన్మధన్యమైందని చెప్పుకొచ్చారు. జగనన్న పడే కష్టాల్లో ప్రజలు ఎంతో అండగా ఉన్నారని అందుకే ప్రజల కోసం జగనన్న ఎంతగానో కృషి ప్రజల ఆనందాలను సొంతం చేసుకుంటారు. ఇలాంటి సినిమాలు చూసి నిజ జీవితంలో ఎంత అన్యాయం జరిగిందా అనే సినిమాలో స్పష్టంగా చూపించారు. ఇవన్ని చెప్పి శివకుమార్ బాధపడుతూ కన్నీళ్ళతో ఆ సినిమా విజయవంతం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు శివకుమార్ కుటుంబ సభ్యులు రైల్వే ప్రసాద్, విజయ్‌బాబు, చంద్రకళ బాయి,ఆశలతకార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మేము ఏమి చేశామో.. మీరేమి చేశారో ... చూపిస్తాం





**కోవెలకుంట్ల,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపిప్రభుత్వం ఏర్పడినప్పటినుండి నేను చేసిన అబివృద్ధి గురించి చూపిస్తా గతంలో నీవు చేసిన దానిని చూపిస్తావా ఏ డిబెట్టుకైనా తాను సిద్దం నీవు సిద్దమా బిసి అంటు యంయల్ఏ కాటసాని రామిరెడ్డి మాజీ యంయల్ఏ బిసికి సవాల్ విసిరారు.గురువారము మండల కేంద్రమైన కోవెలకుంట్ల పట్టణంలోరూ 10.75కోట్ల విలువ చేసే పనులకు అయన యంపి పోచా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ప్రారంబించారు. అసంతరము స్థానిక సర్కిల్ కార్యాలయ o వద్ద సర్పంచు మెట్ల సరళ అద్యక్షన ఏర్పాటు చేసిన సమావేషములో కాటసాని మాట్లాడుతూ ఇక్కడున్న ప్రతిపక్ష నాయుడేఊ ఉదయము లేస్తే ఏమి అబివృద్ధి జరుగ లేదని ఎక్కడో ఒక చోట ఉన్న గుంత వద్ద పోటో దిగి ఏమి చేశారని నిత్యము అంటున్నారు. సరే 2014నుండి 2019 వరకు నీవు ఏమి చేశావో చూపించు నేను చేసిన దానిని చూపిస్తా అందుకు సంబందించిన ఏ డిబెట్టుకైన నేను సిద్దం నీవు సిద్దమా అంటు సవాల్ విసిరారు.కోవెలకుంట్ల పట్టణంలో చివారుల్లో ఉన్న కూందూలో ఎలాంటి పనులు చేయకుండనే బిల్లు డ్రా చేశారని అరోపించారు. అలాగే అ నాడు నీకు కోవెలకుంట్ల ప్రజలకు నాల్గు రోడ్లు లైను కావాలని లైటింగ్‌తో కూడిన రోడ్డు అవసరమని నీకు తెలియదా మేము వేసి చూపించారు. అలాగే మీరు ఏ పనులు చేయలేదు. దోచుకున్నారని అరోపించారు. అలాంటి మీరు నిత్యము ప్రజల గురించి అలోచించే నాగురించి మాట్లాడము చాలా సిగ్గు చేటన్నారు. కాటసానికి సిగ్గుఉందా అంటున్నావు. అసలు నీకు సిగ్గు దొమ్ము, ధైర్యము ఉంటే ఏ చర్చకు వస్తావా అంటు అది అంతము సవాల్‌తోనే సభ సాగింది. అలాగే మీరు సిక్సు పథకాలు అంటున్నారు.బాబు షూర్టి భవిషత్తు గా వ్యారెంటీ అంటున్నావు. అసలు బాబుకే గ్యారెంటీ లేదు. అసలు అ పార్టికి షూర్టి లేదు గ్యారెంటీ లేదని అరోపించారు. అలాగే అయన చిన్న బాబు ఎర్రబుక్కులో వ్రాస్తున్నాము అంటున్నారు అందులో ఏమి వ్రాశావో చెప్పగలవా. నిత్యము వాడిని కొట్టుతాము, బట్టవిప్పి ఈడ్చుకుంటు కొడతామని అంటున్నారు. కాని ప్రజలకు కావల్సిన పలాన పనులు చేస్తాం అంటు ఏరోజైన అ చిన్న బాబు చెప్పాడా అంటు ప్రశ్నించాడు. అలాగే గతంతో మేము చేస్తున్న సంక్షేమాలు అవసరమా అన్నారు మీరు ఇప్పుడు అవే ఇస్తామని ఎలా చెబుతున్నారా చంద్రబాబును ప్రశ్నించాడు.2014లో మీరు బిజేపితో పొత్తు ఉండేది అప్పుడు మీరు నిదలు తెప్పించి ఎందుకు ఇన్ని సంక్షేమ పథకాలు అందించాలేక పోయారు. మీరు నిత్యము దోచుకోవడము తప్ప ప్రజలకు మేలు చేస్తామని అకోచాన అలోచన లేదన్నారు. ఈదే కోవెలకుంట్ల ప్రజలకు కుందూలోని కలుషిత నీటి వల్ల ఇబ్బందులు పడుతున్నారని తలంచి అవుకు రిజర్వాయరు నుండి అతి త్వరలో నీటి అందిస్తామని చెప్పారు. 75,76 సంవత్సరల్లో ఎవరు చేయని పనులను 90శాతము చేసి చూపించామని చెప్పారు. అనంతరము యంపి పోచాబ్రహ్మానందరెడ్డి మాటాల్డతూ కోవెలకుంట్లలో ఎన్నడు జరుగని అబివృది జరిగిందన్నారు. అలాగే సియం పుణ్యమా అంటు 14 మెడికల్ కాలేజిలు నిర్మాణము చేపట్టారని చెప్పారు.అలాగే దేశంములో ఏ రాష్ట్రంనకు వేయని హైవేలు మనకు వచ్చాయని చెపా ్వరు. జిల్లి పరిషత చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడు ఏ ముఖ్యమంత్రి చేయ్యని అబివృద్ధి, సంక్షేమమును జగన్ మోహన్‌రెడ్డి చూసి చూపించాడని చెప్పారు. ఈకార్యక్రమంలో యంపిపి రమాదేవి,సప్తగిరి నాగేశ్వరరెడ్డి , జెడ్‌పిటిసి వెంకటలక్ష్మమ్మ, వార్డు మెంబరు చిక్కేపల్లి సుమిత్ర, కర్రగిరిజ,యంపిడిఓ సయ్యదున్నీసా, ఈఓపిఆర్డి రాదిక, చిక్కేపల్లె రామకృష్ణారెడ్డి నాగార్జునరెడ్డి, భీమిరెడ్డి ప్రతాపరెడ్డి మదుసూ దనరెడ్డి కర్రహర్సవర్ధనరెడ్డి, అక్బరు బాష, వెలగటూరు సర్పంచు యల్‌వి సుదాకరరెడ్డి,చిక్కెపల్లె ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటించండి



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ట్రాఫిక్ భద్రత నియమాలు పాటించాలని నిబంధనలు పాటించని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ నియమాలపై ఎన్నోసార్లు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గురువారం ఎస్పీ మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణాలు చేరవేస్తున్న ఆటోలను సీజ్‌చేసి ఆర్టీఓకు అప్పగించడంతో పాటు భారీగా జరిమాన విధించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురవుతున్నారని ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. డిఎస్పీ రవీంధ్రనాద్‌రెడ్డి, త్రీటౌన్ సిఐ నరసింహులు, సిఐ ఇస్మాయిల్ సిబ్బంది సహాయంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రహదారులపై ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్‌లను గుర్తించడంతో పాటు ప్రమాద సూచికలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రాస్‌రోడ్ల వద్ద సిగ్నల్‌బోర్డులు గమనించి రహదారిలో ప్రయాణం చేయాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి



**బేతంచెర్ల, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:** ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు వివిధ రూపాల్లో అందించే ఆర్థిక సహాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి హితవు పలికారు.గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు డోన్ మండలం ఆవులదొడ్డి గ్రామానికి చెందిన రాజు అనే బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన రూ.10లక్షల చెక్కును బాధితుడి తండ్రి మద్దిలేటికి ఆర్థిక మంత్రి అందజేయడం జరిగింది.జన్యు సంబంధ కండరాల క్షీణతతో రాజు ఇబ్బందికి గురవుతున్నారని తండ్రి మద్దిలేటి ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో ఆర్థిక మంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.10లక్షలను మంజూరు చేయించారు.అలాగే మండలంలోని ముస్లిం మైనార్టీల సమావేశాన్ని ఆర్థిక మంత్రి నిర్వహించారు.ఈ సమావేశంలో మైనార్టీల కోసం ఆర్థిక మంత్రి చేపట్టిన అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను మైనార్టీ పెద్దలు వివరిస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి,మద్దిలేటి స్వామి చైర్మన్ బి.సీతారామచంద్రుడు,మైనార్టీ పెద్దలు ముర్తుజావలి,ఖాజా ఉసేన్ పాల్గొన్నారు.

## మాజీ కాటన్‌బోర్డు మెంబరు టిడిపి పార్టి తీర్థము



**నంద్యాల, ఫిబ్రవరి 15,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా అళ్లగడ్డకు చెందిన మాజీ కాటన్ బోర్డు మెంబరు వాసు తెలుగుదేశం పార్టితీర్థము పుచ్చుకున్నారు. అళ్లగడ్డ మండలంచింతకుంట గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి (వాసు) మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ నేతృత్వంలో గురువారము అమరావతిలో చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టిలో చేరారు. భూమా అఖిల ప్రియ వాసును వెంటబెట్టుకుని చంద్రబాబు వద్దకు తీసుకుని వెళ్ల అక్కడ పార్టి జాతీయ అద్యక్షులు చంద్రబాబునాయుడు, ఎపిఅద్యక్షులు అచ్చెమనాయుదులు వాసుకు పార్టి కండువ కప్పి పార్టిలోకి అహ్వానించారు.

## రైతు కుటుంబాలకు చెక్కులను పంపిణీ

### పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** క్షణికావేశంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సూచించారు. మండలంలోని కొసనాపల్లి, ఎస్.పేరే ముల గ్రామాల్లో క్షణికావేశంలో రైతులు ముగ్గురు ఆత్మహత్య చేసుకు న్నారు.వీరి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కొసనాపల్లి గ్రామానికి చెందిన పెద్దబోడెన్న,ఎస్.పేరేముల గ్రామానికి చెందిన భోగ్యం సువర్ణ,తెల్లగళ్ల కేశవయ్యల కుటుంబసభ్యులకు గురువారం పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.7లక్షల రుపాయలు దాదాపుగా రూ.21లక్షల రుపాయల చెక్కులను అందించారు.బాధిత రైతు కుటుంబాలను ఓదార్చి ఈ డబ్బులు మీ పిల్లల బాగోగులకై వినియోగంచుకోవాలని సూచించారు.ఏ కష్టమొచ్చిన తన ఇంటి తలుపు తట్టాలని వారికి ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష,ఎస్.పేరేముల సర్పంచ్,వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ వ్యాపారునికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** అయ్యలూరుమెట్ట దగ్గర మద్దిలేటి అనే చిన్న హో టల్ వ్యాపారి గత రెండు రోజుల క్రితం కరెంటు షాట్‌సర్క్యూట్ వల్ల మంటలు చేలరేగి హోట ల్ లోని వంటసామాన్లు, బట్టలు, డబ్బు మొత్తం బూడిదపాలయింది. ఈవిషయం వాసవీసేవాదళ్ అధ్యక్షులు బింగుమళ్ళ శ్యాంసుంద ర్ గుప్తా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి దృష్టికి తేగా స్పందించిన ఎమ్మెల్యే రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రభుత్వం నుండి సహాయం అందేలా తహాశీల్దార్‌కు సిఫారసు చేశారు.

## మంత్రాలయం టిడిపి టికెట్ బిసిలకే

- చంద్రబాబు నిర్ణయమే శిరోధార్యం
- రెండు,మూడు రోజుల్లో బిసిలు ప్రజల్లోకి
- టిడిపినేత నల్లగౌను రాఘవేంద్రరెడ్డి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మంత్రాలయం టిడిపి టికెట్ బిసిలకే కేటాయించడం జరుగుతుందని ఈ విషయమై పార్టీ అధిష్టానం తమకు స్పష్టమైన హామీ ఇచ్చిందని టికెట్ విషయంలో తమ అధినేత చంద్రబాబు నిర్ణయమే తమకు శిరోధార్యమని మంత్రాలయం టిడిపినేత నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన పైరయ్య ఆంజనేయ స్వామి దేవాలయం నందు రామాలయం ముందు నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయం టికెట్ విషయంలో వారంరోజుల్లో స్పష్టత వస్తుందని వచ్చే ఎన్నికల్లో టికెట్ బిసి బోయలకు కేటాయించాలని టిడిపి నేతలు ఉలిగయ్య,రామిరెడ్డి,ముత్తురెడ్డిలతో కలిసి టిడిపిఅధినేత చంద్రబాబు,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, యేవనేత లోకేష్‌ను కలవడం జరిగిందని ఇకెట్ విషయంలో బిసి నేతలకు భరోసా ఇచ్చారన్నారు.రెండు,మూడు రోజుల్లో బిసి నాయకులంతా సమిష్టిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామన్నారు.పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి టిడిపి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.అధికార వైసిపి నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా రాబోయే ఎన్నికల్లో టిడిపి జెండా ఎదరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి,బుడ్డాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగనన్నతో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం కర్నూలు నగర సమీపంలోని కోడుమూరు రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌లో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కుటుంబ వివాహవేడుకలకై కర్నూలు జిల్లాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఎం జగనన్నకు ఎమ్మెల్యే శ్రీదేవి పూలబోకె అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీదేవమ్మ బాగున్నావా అని అప్యాయంగా పలకరించినట్లు తెలిసింది.పత్తికొండ నియోజకవర్గ స్థితిగతులను ఎమ్మెల్యే సిఎంకు వివరించారు.

## వైభవంగా నూతన ధ్వజస్థంభం, నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన

:-రూ.12 లక్షల సొంత నిధులతో సర్పంచ్ దంపతులు ఏర్పాటు

:-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బసలదొడ్డిలో వెలసిన సీతారాముల వారి దేవాలయం నందు గురువారం గ్రామ సర్పంచ్ దంపతులు బుడ్డా అంజినమ్మ,శ్రీరాములు ఆధ్వర్యంలో సొంత నిధులు దాదాపు రూ.12 లక్షలతో చేపట్టిన నూతన ధ్వజస్థంభం,నవగ్రహ దంపతుల ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఆదోని నుండి ప్రత్యేకంగా ఆహ్వానించిన అర్చకుల బృందంచేత ప్రత్యేక పూజలు చేపట్టారు.మధ్యాహ్నం వందలాది మంది భక్తులు,గ్రామ పెద్దలమధ్య ధ్వజస్థంభం,నవగ్రహ దంపతులను ప్రతిష్టించారు.సొంత నిధులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ దంపతులపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పులిగొట్టయ్య,బుడ్డాకృష్ణ, లంకారెడ్డి,కృష్ణారెడ్డి, మల్లేష్,హంపయ్య,హనుమయ్య, ఈరన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు ఎమ్మెల్యేగా పోటీకి సిద్దం..!

:- తెదేపా అధినేత చంద్రబాబు ఆలూరు టికెట్ ఇస్తే గెలిచి బహుమతి ఇస్తా..
:- తెదేపా సీనియర్ నాయకుడు,ప్రజాసేవకుడు బోయ మల్లికార్జున



**ఆలూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు ఎమ్మెల్యేగా పోటీకి సిద్దంగా ఉన్నానని తెదేపా సీనియర్ నాయకుడు,ప్రజాసేవకుడు ఎల్లార్తి బోయ మల్లికార్జున అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎల్లార్తి బోయ మల్లికార్జున మాట్లాడుతూ గత 20సం॥లుగా తెలుగుదేశం పార్టీ నాయకుడుగా ఉన్నానన్నారు. అలాగే 2013లో తెదేపా తరుపున ఎల్లార్తి సర్పంచ్‌గా విజయం సాధించానన్నారు. 2020లో హొళగుంద జడ్‌పిటిసిగా పోటీ చేశానన్నారు. గత 20సం॥ల నుండి ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవ చేస్తూ ప్రజా సేవకుడిగా పేరు సంపాదించుకున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే టికెట్ వాల్మీకులకు కేటాయించడానికి నిర్ణయించిందని అందులో భాగంగా తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు,మాజీ ఎమ్మెల్యే బీద రవిచంద్ర,మాజీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడులను కలిసి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అధిష్టానం అవకాశం ఇస్తే ఆలూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని 30వేల ఓట్లతో ఓడిస్తానని,ఓడించే సత్తా తనకే ఉందని తెలిపారు. ఆలూరు నియోజకవర్గాన్ని ఎంతమంది పాలకులు పాలించారన్నారు. ఆలూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండ ప్రజలను మోసం చేశారని కనీసం తాగునీటిని కూడా ఇవ్వకుండ ఆలూరు ప్రాంతాన్ని పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. తెదేపా అధిష్టానం తనకు టికెట్ కేటాయిస్తుందనే నమ్మకం ఉందన్నారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడు తనను గుర్తించి ఆలూరు టికెట్ ఇస్తే గెలిచి బహుమతి ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేయడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అర్జున్,తిమ్మప్ప,నాయకులు మహబూబ్, భీమా, అంజి,చంద్ర,కుమార్,కాంత,కృష్ణ,నవీన్,ఖాజా,ప్రతాప్, సురేష్, వెంకట్,రాము,ప్రసాద్,వికాస్, నాగరాజు,శ్రీరాములు,ప్రకాష్,వినోద్‌కుమార్, బిఎంఎల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో టిటిడి పాలక మండలి సభ్యులు



**మంత్రాలయం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై టిటిడి పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వీరివెంట రిటైర్డ్ తహశీల్దార్ వర్మ,ఏఎస్ఐ ఆనంద్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర,రామాంజినేయులు,వీరేష్,సున్నం రామయ్య తదితరులు ఉన్నారు.